# 3rd Senior Officials Meeting of Arab-India Cooperation Forum

January 12, 2021

## అరబ్-భారత్ కోఆపరేషన్ ఫోరమ్ 3వ సీనియర్ అధికారుల సమావేశం

జనవరి 12, 2021

1. అరబ్-భారత్ కోఆపరేషన్ ఫోరమ్ మూడవ సీనియర్ అధికారుల సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 12 జనవరి 2021న జరిగింది. ఈ సమావేశానికి సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) శ్రీ సంజయ్ భట్టాచార్య, విదేశాంగ సహాయ మంత్రి మరియు అరబ్ దేశాల కూటమికి ఈజిప్ట్ తరఫున శాశ్వత ప్రతినిధి అంబాసిడర్ మహమ్మద్ అబు అల్-ఖేయిర్ సహ సారథ్యం వహించారు. భారత్, అరబ్ దేశాలకు చెందిన సీనియర్ అధికారులు, అదేవిధంగా అరబ్ దేశాల కూటమి జనరల్ సెక్రటేరియట్ కూడా దీనికి హాజరయ్యారు.

2. అరబ్ ప్రపంచం మరియు భారత్ మధ్య నెలకొన్న చరిత్రాత్మక, నాగరికత పరమైన సంబంధాలను సీనియర్ అధికారులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు, అలాగే ఇరు పక్షాలను కలిసికట్టుగా ఉంచేందుకు దోహదం చేస్తున్న వాణిజ్య, సాంస్కృతిక సహకారాన్ని నొక్కిచెప్పారు. అరబ్-భారత్ సహకారానికి సంబంధించిన పటిష్టమైన పునాది, అద్భుతమైన సామర్థ్యాలు, అలాగే విస్తృత స్థాయి వృద్ధి అవకాశాలను, దీంతోపాటు అరబ్-భారత్ సంబంధాలను మరింత ఉన్నత స్థాయిల దిశగా తీసుకెళ్లడంలో ఫోరమ్ పోషించగల పాత్రను వారు కొనియాడారు.

3. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో పరస్పరం సంబంధం కలిగిన అంశాలను సీనియర్ అధికారులు చర్చించారు. పరస్పర ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి అలాగే ప్రాంతీయ మరియు అంతర్జాతీయ శాంతి, భద్రతలను కాపాడటానికి గాను ఇరు పక్షాల మధ్య సహకారం మరియు సమన్వయ యంత్రాంగాలను బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వారు ఉద్ఘాటించారు. దీనికి సంబంధించి, మధ్య ప్రాచ్యంలో ప్రాంతీయ అంశాలు మరియు సంక్షోభాలకు మరీ ముఖ్యంగా పాలస్తీనా అంశం మరియు సిరియా, లిబియా ఇంకా యెమెన్‌లలో సంక్షోభాల విషయాల్లో అంతర్జాతీయంగా చట్టపరమైన తీర్మానాలు మరియు తగిన ఒప్పందాలు, ప్రస్తావనల ఆధారంగా, రాజకీయపరమైన పరిష్కారాన్ని కనుగొనాల్సిన ఆవశ్యకతను వారు పునరుద్ఘాటించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడం అలాగే అంతర్జాతీయ చట్ట నిబంధనలకు అనుగుణంగా నావిగేషన్ మరియు మారిటైమ్ సెక్యూరిటీ స్వేచ్ఛకు భరోసా ఇచ్చేవిధంగా సహకారం అవసరమని వారు ఉద్ఘాటించారు.

4. కోవిడ్-19 మహమ్మారి కారణంగా ప్రపంచం ఎదుర్కొంటున్న అనూహ్య పరిణామాలు మరియు అసాధారణ సవాళ్ల గురించి వారు ప్రధానంగా ప్రస్తావించారు. ఈ మహమ్మారిని ధీటుగా ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ మరియు ప్రాంతీయ సహకారాన్ని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని సీనియర్ అధికారులు నొక్కిచెప్పారు. ప్రధానంగా ఘర్షణలు, సంక్షోభాలు నెలకొన్న ప్రాంతాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించి, భారత్ మరియు అరబ్ దేశాల మధ్య వైద్య పరీక్షలు మరియు చికిత్స తదితర విభాగాల విషయంలో ప్రస్తుతం కొనసాగుతున్న భాగస్వామ్యాన్ని వారు చర్చించారు, అలాగే కోవిడ్ తదనంతరం ఆర్థిక రికవరీ విషయంలో తమతమ జాతీయ విధానాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.

5. ఐక్య రాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సీ)లో 2021-2022 రెండేళ్ల వ్యవధికి గాను భారత్ తాత్కాలిక సభ్య దేశంగా ఎన్నిక కావడం పట్ల అరబ్ పక్షం అభినందనలు తెలియజేసింది. అదేవిధంగా అంతర్జాతీయ వేదికల్లో, మరీ ముఖ్యంగా పరస్పర సంబంధం కలిగిన ప్రాంతీయ అంశాల విషయంలో భారత్ తన కీలక పాత్రను కొనసాగించాలని ఎదురుచూస్తున్నట్లు అరబ్ పక్షం ఆకాంక్షించింది.

6. అరబ్-భారత్ కోఆపరేషన్ ఫోరమ్ కార్యాచరణలో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాడానికి గల మార్గాలు, సాధ్యాసాధ్యాల గురించి సీనియర్ అధికారులు చర్చించారు. వీటిలో ఈ రంగాలు ఉన్నాయి:

- ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం మరియు పెట్టుబడులు,
- ఇంధనం మరియు పర్యావరణం,
- వ్యవసాయం మరియు ఆహార భద్రత,
- పర్యాటకం మరియు సాంస్కృతికం,
- మానవ వనరుల అభివృద్ధి,
- విద్య మరియు ఆరోగ్య సంరక్షణ,
- శాస్త్ర-సాంకేతికత, మరియు
- మీడియా.

7. ఫోరమ్ చేపట్టే ఉమ్మడి కార్యకలాపాలను అనుకున్నదానికంటే ముందుగానే నిర్వహించేందుకు వారు అంగీకరించారు. వీటిలో అరబ్-భారత్ సాంస్కృతిక ఉత్సవం 3వ సెషన్, ఇంధన రంగంలో అరబ్-భారత్ సహకారంపై సింపోజియం, మొట్టమొదటి అరబ్-భారత్ యూనివర్సిటీ అధ్యక్షుల సదస్సు, మీడియా రంగంలో అరబ్-భారత్ సహకారంపై 2వ సింపోజియం, అలాగే అరబ్-భారత్ భాగస్వామ్య సదస్సు 6వ సెషన్‌లు ఉన్నాయి.

8. ఇరు పక్షాలకు అనువైన తేదీలో అరబ్-భారత్ కోఆపరేషన్ ఫోరమ్ 2వ మంత్రుల స్థాయి సమావేశాన్ని నిర్వహించేందుకు ఎదురుచూస్తున్నట్లు సీనియర్ అధికారులు పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ**

**జనవరి 12, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.